بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ نَحْمَدُهٗ وَنُصَلِّی عَلٰی رَسُوْلِهِ الْکَرِیْمِ وَعَلٰی عَبْدِہِ الْمَسِیْحِ الْمَوْعُوْدِ
NAZARAT NASHR-O-ISHA'AT (Publication Department) (నజారత్ నష్రో ఇషాఅత్ ఖాదియాన్)
Ph: +91-1872-500970, Fax: 500971, +91-9872389575, Email : qadian21@yahoo.com

**దుఆ, హృదయముల పవిత్రత మాత్రమే మన ఆయుధము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆశయము మేరకు తమ జీవితాలలో పవిత్ర మార్పులు చేసుకొం టు తమ పనులన్నిటిని దైవ ప్రీతి ప్రకారము చేయువారగుము. ఇందుకు సదా ప్రయత్నించు చుండుము. అతని ఆస్థానములో దుఃఖకర దుఆల వైపు శ్రద్ధ వహించువారగుము.**

*హజ్రత్ అమీరుల్ మొమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 08.08.2014 తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠానానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఈ క్రింది సూక్తులను పఠించి చదివిరి. (అన్నమల్ : 62)

اَمَّنۡ یُّجِیۡبُ الۡمُضۡطَرَّ اِذَا دَعَاہُ وَیَکۡشِفُ السُّوۡٓءَ وَیَجۡعَلُکُمۡ خُلَفَآءَ الۡاَرۡضِ ؕ ءَاِلٰہٌ مَّعَ اللّٰہِ ؕ قَلِیۡلًا مَّا تَذَکَّرُوۡنَ ﴿ؕ۶۲﴾

అనువాదము : లేదా, విలపించుచు పిలుచువాని ప్రార్థనను స్వీకరించి, బాధను నివారించు వాడెవడు ? మిమ్ములను భూమికి వారసులుగా చేయును. అల్లాహ్‌తో మరో ఆరాధ్యదైవమున్నదా ? మీరు ఉపదేశము పొందునది చాలా తక్కువ.

దుఆల వైపు అతిగా శ్రద్ధ వహించుమని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తమ సంస్థ సభ్యులకు పదే పదే సూచించిరి. ఎందుకనగా సంస్థ ప్రగతి, సంస్థ విజయము, శత్రువుల కుట్రలు, వారి కార్యములతో మోక్షము దుఆలతోనే లభించును. మన విజయ ఆయుధము దుఆయేనని వారు స్పష్టంగా తెలిపిరి. ప్రతి ప్రగతిని దుఆ ద్వారా చూడవలసినప్పుడు, ప్రతి శత్రువును దుఆతోనే లొంగదీసుకోవలసి నప్పుడు దుఆ ప్రత్యేకతను దృష్టిలో వుంచుకొని ఎంత వరకు మనము శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. ఈ లక్ష్యమును పొందుటకు మనము ఏ మేరకు దుఆల వైపు శ్రద్ధ వహించుచున్నాము. మనలోని ప్రతి ఒక్కరు తన స్థితిని పరిశీలించి దీనిని అంచనా వేయవచ్చును.

గత రోజులలో నాకొక చిరంజీవి తన స్వప్నము వినిపించెను. ఆ చిరంజీవితో నేనిట్లనుచున్నాను. రమజాన్ చాలా త్వరగా ముగిసినది. సంస్థతో నేనింకా చాలా దుఆలు చేయించవలసి యుండెను. రమజాన్ తర్వాతి ఖుత్బాలో కూడ దుఆల వైపు శ్రద్ధ చూపవలెనని సూచించే కోరిక ఈ స్వప్నము వినక ముందు కూడ నా హృదయములో కలుగుచుండెను. ఆ వ్యక్తి స్వప్నము కూడ నా ఆలోచనను బలపరచినది. అతడు ఇంకా ఎక్కువ శ్రద్ధ కలిగించెను. ఇప్పుడు ప్రపంచ స్థితులు, ముస్లిం సమాజ స్థితులు ప్రత్యేకంగా ఇస్రాయీల్ ద్వారా పాలస్తీనీయులపై వరుస క్రూర దాడి జరుగున్నది. ఈ యుద్ధ విరామము శాశ్వతమై హింస ఆగిపోయేటట్లు అల్లాహ్ చేయుగాక! మరల ముస్లిములు పరస్పరము హింస, తలలు నరుక్కొనుట, హత్యాకాండ కూడ అంతిమ దశకు చేరుచున్నది. హింస ఎంత వరకు పెరిగినదనగా కలిమా పఠించు వీరు అల్లాహ్, అతని ప్రవక్త పేరున అహ్మదీయులపై దౌర్జన్యములకు పాల్పడుచున్నారు. ఇప్పుడు ప్రతి సందర్భమున అహ్మదీయులను ఇబ్బంది పెట్టుట, వారిని హింసించుట పాకిస్తాన్ ముల్లాల ప్రభావిత అహ్మదీయేతరుల అధిక లేదా పెద్ద సంఖ్యకు అలవాటుగా మారినది. రాబోవు తరాల పిల్లలలో కూడ ఈ విషము కలిగించుచున్నారు. వారి

మెదడులను విషపూరితము చేయుచున్నారు. ధర్మము, శత్రుత్వము అనగా నేమి పిల్లలకు తెలియనే తెలియదు. వారి నోటి నుండి ఈ పదాలు అనగా అహ్మదీయులు అవిశ్వాసులు, వారిని హతమార్చుట ధర్మబద్ధమేనని వెలువడుచున్నవి. పాఠశాలలో కూడ అహ్మదీయ ఉపాధ్యాయులతో ఇతడు అహ్మదీ, ఏమైనా అనవచ్చునని అవహేళనగా విద్యార్థులు ప్రవర్తించుదురు. పాఠశాలల నుండి తీసివేసే పనులు జరుగుచున్నవి. వారితో చదువటకు నిరాకరింతురు. ఎటువంటి సంఘటన తర్వాత కూడ ఈ మొండితనము తగ్గదు. మానవరహిత హింసలను చూసి వారికేదేని లజ్జ కలుగక అదే స్థితి కొనసాగును. ఈ ఆపదల కాలములో గతము కంటే ఎక్కువ మనము అల్లాహ్ వైపు వంగవలసిన అవసరమున్నది. కనుక తమ దుఆలలో తగ్గుదల రానివ్వకుము. ఇతర ముస్లిములు పరస్పరము హింసకు బదులు హింసతో ప్రతీకారము తీర్చుకొందురు. కాని మనము ప్రతి హింసను యాచనలో మునిగి ముగించవలెను. అల్లాహ్ ఆస్థానములో దు:ఖకర దుఆ చేయుచు ముగించవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తన ఒక కావ్యములో ఇట్లనిరి.

''عدو جب بڑھ گیا شور و فغاں میں نہاں ہم ہو گئے یارِ نہاں میں''

అనగా శత్రువు హింసలో రెచ్చిపోయినప్పుడు మేము మిత్రుని ఆస్థానములో లీనమైతిమి.

కావున మిత్రుని ఆస్థానములో లీనము కావలసిన అవసరము గలదు. ఆస్థాన పాదమును వణికించే స్థితి తమలో పుట్టించవలసిన అవసరమున్నది. ఒకే దిశ కలిగిన దేఆ చేయవలసని అవసరమున్నది. విభిన్న దుఆలు కాకూడదు. ఆ చిరంజీవి స్వప్నములో ఇంకా దుఆలు చేయించవలసి యుండెనని అంటిని. అతనితో నేనంటున్నాను. సంస్థతో సంస్థపరంగా దుఆ చేయించుట సంస్థ విజయములు, ప్రగతి, కష్టములను దూరము చేయుటకే. ఈ ఆపద కాలము త్వరగా ముగించవలెనని మనలో ప్రతి ఒక్కరి కోరిక అయినప్పుడు శత్రువు దుష్టము నుండి మోక్షము పొందుటకు దుఆలను ఇటువైపు మళ్ళించవలసిన అవసరమున్నది. ఈ సందర్భమున నా ఒక పాత స్వప్నము కూడ నాకు గుర్తు వచ్చుచుండెను. దీనిని ఇంతకు ముందు కూడ నేనొసారి చెప్పితిని. పరిస్థితులు త్వరగా మారాలంటే సంస్థ పరంగా తమ స్థితులను పవిత్రము చేయుచు తమ దుఆలను ఇందుకు ప్రత్యేకించుచు ఈ ఆపదల నుండి విముక్తి పొందుటకు అతని ఎదుట వంగలవలసిన అవసరమున్నది. ఈ స్థితిలో మనము అల్లాహ్ అల్లాహ్ ఆస్థానములో వంగినచో పలు రోజులలో పలు రాత్రుల దుఆలతో విప్లవము సృష్టించవచ్చును. నాకిచ్చిన సందేశములో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం వారనబడుచున్న సంస్థ మొత్తం స్వచ్ఛమైన దుఆ చేయు నిబంధన గలదు.

పాకిస్తాన్ అహ్మదీయుల ఇటువైపు ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. ప్రపంచ అహ్మదీయులు కూడ సాధారణముగా ఇటువైపు శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. ఎందుకనగా అహ్మదియ్యా సంస్థ విజయముతోనే ప్రపంచ క్షేమము ముడిపడివున్నది. అల్లాహ్ అనుగ్రహములు ముస్లిం సమాజము పొందుట అహ్మదియ్యా విసయముతోనే జోడించబడినది. హింస, దౌర్జన్యము దీనితోనే సాధ్యము. పాలస్తీనీయులకు హింసతో విముక్తి కల్పించాలన్నా, ముస్లిములకు క్రూర పాలకుల నుండి విముక్తి కల్పించాలన్నా ముస్లిములకు క్రూర ముస్లిం పాలకుల నుండి విముక్తి కల్పించాలన్నా ఇందుకు అహ్మదీయుల దుఆలే కారణమగును. ఆ దుఆల హక్కు చెల్లించవలసిన అవసరము మనమకు గలదు. ఇప్పుడు హింసాకాండలో అధికముగా అహ్మదీయులు నూరబడుచున్నారు. కావున మన దుఆలే శాశ్వత దుఆల రూపము దాల్చి మన స్వాతంత్రమే కాక మానవ జాతిని కూడ ఈ హింసతో రక్షించుటకు కారణమగును. కావున మనము మన

బాధ్యతలను గ్రహించవలసిన అవసరమున్నది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "బాధలలోనే దుఆల చిత్ర విచిత్ర ప్రత్యేకతలు బహిర్గతమగును. నిజమేమనగా మన అల్లాహ్ దుఆలతోనే గుర్తించబడును." కావున మహిమగల దుఆల లబ్ది పొందుటకు మనము ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరము గలదు. నేను పఠించిన సూక్తిలో అల్లాహ్ ఇదే నుడివెను. ఆపదలలో వున్నవారి దుఆలను ఎవరు స్వీకరించును. అల్లాహ్ మాత్రమే స్వీకరించును. విలపించు స్థితిలో వారున్నప్పుడు ఒకే ఒక దారి అల్లాహ్ వైపు పోవు దారి మాత్రమే కనిపించును. ప్రాపంచిక దారులన్ని మూసుకుపోయిన తర్వాత వచ్చు వీరు విలపించువారని అల్లాహ్ అనును. నలు వైపుల అగ్నిని చూసిన తర్వాత ఒక శాంతియుత దారి కనిపించినప్పుడు, ఒక వైపు ఆశ్రయము కనిపించినప్పుడు ఆ నిర్ణీత దారి వైపు అతను పోయినచో అతడు (ముజ్తిర్) విలపించువాడబడును. అల్లాహ్ ఇట్లనును. నేను అగ్ని నుండి ఇటువంటి వ్యక్తిని రక్షించువాడను. నేనతని ఆశ్రయమును. అగ్ని వేడి నుండి రక్షించు శీతల నీడను. నా వైపు రమ్ము. నన్ను ఆశ్రయము కోరుము. నేను నిన్ను ఆపదల నుండి తీయువాడను. మన అల్లాహ్ మనల్ని ఈ బాధల నుండి తీయువాడను నమ్మకముతో నా వైపు వచ్చినచో నేను ఈ నమ్మకము వలన ఆ ఆపదల నుండి తీయుదును. మీ దుఆల వలన ఈ ఆపదల నుండి తీయుదును. చిత్ర విచిత్ర ప్రత్యేకతలు, ప్రభావము మీపై బహిర్గతమగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపిరి.

ఇటుల ముజ్తిర్ అయినవాడు అల్లాహ్ తప్ప మరెవరిని తన ఆశ్రయముగా బావించకూడదు. అల్లాహ్ తప్ప మరెవడు ఈ ఆపదల నుండి మోక్షము కల్పించువాడు లేడని భావించిన వాడే నిజమైన ముజ్తిర్. అతని దుఆలు ఆశ్చర్యములను చూపును. దుఆల స్వీకరణకు ప్రతి దు:ఖకర స్థితిలో అల్లాహ్యే ఆదుకొనుననే నమ్మకము మనము మనలో కల్గించుట తప్పనిసరి. ఈ దారి తప్ప మరో కాంతివంతమైన కిరణము మనకు కనిపించడం లేదు. ఈ స్థితి ఏర్పడి నప్పుడు ఇటువంటి ముజ్తిర్ వద్దకు అల్లాహ్ పరుగెత్తుకంటూ వచ్చును. తన వాగ్దానము ప్రకారము అతని కష్టములు, బాధలను దూరము చేయును. అల్లాహ్ బహుమానములు ప్రసాదించినప్పుడు అతని బహుమానములకు అంతుండదు. ఎంత వరకైనా పెంచి ఇవ్వగలడు. ఇక్కడ బాధిత విశ్వాసుల బాధలను దూరము చేయునని అల్లాహ్ అన్నప్పుడు వెంటనే يَجْعَلُكُمْ خُلَفَآءَ الْاَرْضِ అనగా మిమ్ములను భూమికి వారసులుగా చేయునని కూడ అనెను. అతడు పెద్ద పెద్ద క్రూరులను, రాజులను అంతము చేసి బలహీనులుగా కనిపించువారిని వారి చోట ఆసీనులు చేయును. వ్యక్తిగతంగా అల్లాహ్ దుఆలను విని బాధలను దూరము చేసినట్లే జాతిపరంగాను బాధలను, ఆపదలను దూరము చేయును. దీనినే పవిత్ర ఖురాన్ మనకు మరో చోట కూడ చెప్పెను. దానితో తెలియునదేమనగా గత జాతులు ప్రవక్తలు, వారి పక్షములను హింసించినప్పుడు మేము వారిని నాశనము చేసి బాధితులను వారి స్థానములో కూర్చొనబెట్టినామని అల్లాహ్ అనును. ఈ పూర్వీకులు గొప్ప గొప్ప స్థాయి కలగియుండిరి. కాని వారు నామరూపాల్లేకుండా పోయిరి. గత జాతుల కొరకు ఉన్నట్లే ఈ చట్టము నేడు కూడ గలదు. కావున బాధితులు ముజ్తిర్లుగా మారి అల్లాహ్ సహాయమెప్పుడని అడిగినప్పుడు అల్లాహ్ కరుణ ఉద్రేకము చెంది క్రూరులను త్వరగా అంతము చేయును. శక్తి, అధిక సంఖ్య వలన హింసకు దిగుచున్న వారు కలిమా చదివి, అల్లాహ్, అతని ప్రవక్త పేరున హింసించినచో కలిమా, అల్లాహ్, అతని ప్రవక్త కూడ వీరితో విసుగు చెందును. క్రూరుల దురంతమును అల్లాహ్ తెలిపెను. కాని ఈ హింసల నుండి త్వరగా మోక్షము పొందుటకు ముజ్తిర్ స్థితిని ఏర్పరచుకొనుట మన బాధ్యత. అల్లాహ్ సహాయమును కలతతో కోరుము. అప్పుడు అల్లాహ్ ఎట్లు

సహాయము చేయునో చూడుము. మనలో ప్రతి ఒక్కరు ఈ స్థితిని కల్పించుకోవలసిన అవసరము గలదు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. "అల్లాహ్ స్వయంభువు అని గుర్తుంచుకొనుము. అధికముగా విలపించుచు దుఆ చేయనంత వరకు అతడు శ్రద్ధ వహించడు. ఒకరి భార్య, కుమారుడు వ్యాధిబారిన పడినచో లేదా కఠిన వాజ్యము ఎదురైనచో అతడెంత విలపించును. కనుక దుఆలలో కూడ నిజమైన కలత, విలాపన కలుగనంత వరకు అది వృధా, అవివేక కార్యమగును. స్వీకరణకు విలాపన అనే నిబంధన గలదు."

కావున సంస్థ కష్టములను దూరము చేయుటకు మనము మన స్వంత ఉద్దేశాల కొరకు చూపించే విలాపనే ఇక్కడ అవసరము గలదు. ఇప్పుడు వరుస దుఆల అవసరము గలదు. అల్లాహ్ మనకు విజయము నొసంగిన తర్వాత కూడ అల్లాహ్ అనుగ్రహములను పొందుటకు వరుస దుఆల అవసరము గలదు. అల్లాహ్‌తో బంధములో ఎప్పుడు తగ్గుదల రాకూడదు, ఒక విశ్వాసి దీనిని ఎట్టి పరిస్థితిలో భరించలేడు కూడ. బాధలలో కూడ మనకు స్వీకరణ అవసరము గలదు. సౌఖ్యములు, వసతులలో కూడ అల్లాహ్‌ను స్మరించవలసిన అవసరము గలదు. ఒక విశ్వాసి ఎన్నడు స్వార్థపరుడు కాలేడు. తాత్కాలిక, పరిమిత దుఆలను నమ్ముకొనును. ప్రతి స్థితిలో అతనికి అల్లాహ్‌తో సంబంధముండును, వుండవలెను. ఈ విశ్వాసము, బంధమే ఒక విశ్వాసికి సాధారణ స్థితులలో కూడ దుఆ స్వీకరణ ఉదాహరణలను చూపు చుండును. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక చోట ఇట్లనిరి. "దైవేతర వైపు ఆకర్షితమగుట అల్లాహ్‌తో దూరమగుటయే." అల్లాహ్‌తో బంధమును తెంచుటకొనుటను ఒక నిజమైన విశ్వాసి ఎన్నడు ఊహించలేడు. కాని పలు సందర్భాలలో దుఆలలో తగ్గుదల ఏర్పడును. ప్రాపంచిక సమస్యల వలన వస్తువుల వైపు శ్రద్ధ కలుగును. లేదా దుఆల హక్కు చెల్లించలేము. కావున మనలోని ప్రతి ఒక్కరు తమ స్థితులను అనుక్షణం పరిశీలించుకోవలెను. సంస్థ సభ్యులైనందున కష్టములలో నున్న వారి పట్ల దుఆల ఆలోచనే లేకుండా సమస్యలలో నిమగ్నము కాకూడదు. అల్లాహ్‌ను అతని కరుణ, క్షమాపణ వంటి వివిధ లక్షణములను గుర్తు చేయుచు సంస్థ ప్రతి సభ్యుడు చేయుచున్న దుఆ సంస్థ కష్టములను దూరము చేయుటకు కారణమగును.

హదీసులలో ఇట్లు గలదు. గత జాతులలో ముగ్గురు వ్యక్తులుండిరి. ఒక సారి తుఫానులో చిక్కుకొనిరి. తుఫాన్ నుండి మోక్షము పొందుటకు వారొక సురంగములో ఆశ్రయము పొందిరి. దైవికముగా తుఫాన్ వలన ఒక రాయి పడి సురంగ ద్వారమును మూసివేసెను. అనగా చిన్న ఆపద నుండి రక్షణ పొందుటకు పోయిరి. కాని పెద్ద ఆపద వచ్చి ఎదురయ్యెను. ఈ స్థితిలో వారి బలముతో ఆ రాయి సురంగము నుండి తొలగించలేరు, బయటి నుండి సహాయము వారికి చేరే అవకాశము లేకుండెను. ఈ బంధీ నుండి ఎటువంటి మానవ శక్తితో తీసే అవకాశము లేకుండెను. ఇక్కడి నుండి బయటికి వెళ్ళే ఏ దారి లేదని, ఇక్కడి నుండి వెళ్ళుట అసాధ్యమని వారు తీవ్ర ఆందోళనకు లోనైనిరి. ముగ్గురు మూడు రకాల పనులు చేసియుండిరి. ఒకరు కూలీవాని కూలీ చెల్లించుటలో న్యాయంగా వ్యవహరించి దాసుల హక్కు చెల్లించెను. ఒకరు తల్లిదండ్రులతో మంచిగా వ్యవహరించి వారికి సేవ హక్కు చెల్లించెను. మూడవ వ్యక్తి అల్లాహ్ భయముతో వ్యభిచార పాపము నుండి దూరముండెను. ఈ విషయమును గుర్తు చేయుచు దుఆ చేసిరి. కాని వీరందరి దుఆ ఉద్దేశము ఒకటే యుండెను. అనగా ఈ రాయి తొలగిపోవలెను. ఆ రాయి తొలగిపోయెను. వ్యక్తిగతముగా చేసిన సత్కార్యములు ఆ వ్యక్తిగత సత్కార్యముల సూచనతో చేసిన దుఆలు సామూహిక స్వీకరణకు కారణమైనవి.

ఈ హదీసు ద్వారా అనేక గుణపాఠములున్నను ఈ పాఠము కలదు. అనగా వ్యక్తుల వ్యక్తిగత పుణ్యములు, దుఆలు సామూహిక ఆపదను దూరము చేయుటకు కారణమగును. మనము ఒక సంస్థలో అల్లబడినవారమని ప్రకటించుచున్నప్పుడు సామూహిక బాధలు, ఆపదలను దూరము చేయుటకు అల్లాహ్‌తో దుఆలు చేయవలసిన అవసరము గలదు. వ్యక్తిగత బాధలను దూరము చేయుటకు ఒక మానవునిలో కలిగే జమాఅత్ సామూహిక దుఆలలో కూడ ఏర్పరచుము. నేను చెప్పినట్లు సంస్థ అభివృద్ధి కొరకు రెండు రకాతులు నఫిల్ సభ్యులు చదువుచున్నారు. చదువ వలెను కూడ. చదువుచున్నారని నాకు వ్రాయుదురు కూడ. అందులో కూడ దు:ఖకర దుఆలు చేయుము. సురంగములో చిక్కుకొనిన వారిని బయటి వారెవరు రక్షించే అవకాశము లేకుండెను. వారు తమ వ్యక్తిగత పుణ్యములను కూడ ప్రస్తావించుచు స్వచ్ఛమైన మనసుతో దుఆ చేసిరి. నలు వైపుల నిరాశ ఎదురైనందున కాని వారి ఆందోళనకర స్థితి వలన వారిలో కలిగిన విలాపనను మానవుడు అంచనా వేయవచ్చును.

మన కర్మలను అల్లాహ్ కొరకే ప్రత్యేకము చేయవలసిన అవసరమున్నది. ఈ కర్మలు దుఆ స్వీకరణలో పెద్ద పాత్ర పోషించును. అటులనే సంస్థ బాధను స్వంత బాధగా భావించుచు ఎంతో దు:ఖకర, విలాపనతో దానిని దూరము చేయుటకు దుఆ చేయవలసిన అవసరము గలదు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. దుఆల స్వీకరణకు మానవుడు తమలో మార్పు కలిగించుకొనుట కూడ తప్పనిసరి. పాపముల నుండి దూరముండనిచో, అల్లాహ్ హద్దులను దాటినచో దుఆల ఏ ప్రభావముండదు. మరో చోట దుఆల గురించి సూచించు ఇట్లనిరి. మీరు ఇతరుల వలె అయినచో మీలో వారిలో ఎలాంటి భేదముండదు. మీరు స్వయముగా మీలో ప్రత్యేకత కలిగించనిచో అల్లాహ్ కూడ మీ కొరకు ప్రత్యేకమైనది ఏమి చేయడు. అల్లాహ్ ఇష్టానుసారము నడిచిన వాడే గొప్ప మానవుడు. కాని బాహ్య, అంతర్గత స్థితి వేరు వేరుగా నున్నచో ఇటువంటి దాంబికుడు. దాంబికుడు అవిశ్వాసుని కంటే హీనమైనవాడు. మొదట హృదయములను పవిత్రము చేయుము. నాకు అన్నిటి కంటే ఎక్కువ దీని భయము కలదు. మనము ఖడ్గముతో గాని లేదా ఇతర శక్తితో గాని విజయము సాధించలేము. దుఆ, హృదయముల పవిత్ర మాత్రమే మన ఆయుధము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఆశయము మేరకు తమ జీవితాలలో పవిత్ర మార్పులు చేసుకొంటు తమ పనులన్నిటిని దైవ ప్రీతి ప్రకారము చేయువారగుము. ఇందుకు సదా ప్రయత్నించు చుండుము. అతని ఆస్థానములో దు:ఖకర దుఆల వైపు శ్రద్ధ వహించువారగుము. స్వంత బాధలలో చేయునట్లే సంస్థ ప్రగతి, ఆపదల కాలము దూరమగుటకు దుఆలు చేయువారమగుగాక! స్వంత ఇబ్బందులప్పుడు కలిగే తీవ్రత సంస్థ కొరకు చేయబడు దుఆలలో కూడ కలుగుగాక! వ్యతిరేకుల దుష్టత్వము నుండి మోక్షము పొందుటకు మనము ఏకమై దుఆ చేయువారమగు గాక!. మానవుడు ఇతరుల కొరకు దుఆ చేసినప్పుడు దేవదూతలు అతని కొరకు దుఆ చేయును. దుఆల ఉద్దేశము, దిశ ఒక్కటైనప్పుడు సురంగము నుండి రాయి తొలగిపోచెను. నేను క్షమంగా వున్నందున అందరు క్షమంగా వున్నారనే స్వార్థము సంస్థలో ఎవరికి కలువకూడదు. ప్రపంచ ఏ కోణములో నివసించుచున్న ఒక అహ్మదీయుని బాధ మనందరి బాధే. ఈ భావన మనలో కలుగవలెను. ఇందుకు మనము దుఆల వైపు శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. ఊహించుట వరకే పరిమితం కాకూడదు. ఈ ఆయుధమే మనకు విజయములను అందించునని హజ్రత్ మసీహ్ మౌవూద్

అలైహిస్సలాం తెలిపిరి. కాని మనము ఇంకా గుర్తుంచుకోవలసినదేమనగా ఉద్రేకములో శత్రువుల గురించి ఓ అల్లాహ్ వారిని శిక్షించమని దుఆ చేయకూడదు. ఇటుల దుఆ చేయవలెను. ఓ అల్లాహ్ మేము మా సఫలమును కోరెదము, ఆపదల, కష్టముల కాలమును దూరము చేయుమని దుఆ చేయుచుందుము. కష్ట కాలము దూరమగుటకు దుఆ చేయుచునే ఓ అల్లాహ్ వారి వినాశనము కాక వారి మంచినే మేము కోరెదము. బలహీనమైన మమ్ములను నీ అనుగ్రహములే రక్షించినవి. కఠిన పరిస్థితులున్నను మేము నీ అనుగ్రహముల దృశ్యములను కూడ దర్శించుచున్నాము. కనుక నీవు వారిని కూడ అనుగ్రహించి, వారికి మార్గదర్శనము ప్రసాదించినచో ఇది వారికి కూడ మాకు కూడ ఎంతో అదృష్టమగును. కాని నీ వివేకము, ఉపదేశము వారిని ఇందుకు అనర్హులుగా భావించనిచో, వారిని నాశనము చేయుటలోనే మేలున్నచో ఇప్పుడు అహ్మదియ్య సంస్థ అనగా నిజమైన ఇస్లాం ద్వారా ఇస్లాం అభివృద్ధిని జోడించినందున దీనిలో వారు అవరోధము కల్గించకుండా చేయుము. ఇది దుఆ అగును, ఇంకా అల్లాహ్ వివేకము కోరిన చోట కూడ దుఆ అగును. స్పష్టమైన శాపముగా దుఆ చేసే బదులు ఈ విధముగా దుఆ చేయవలెను. అల్లాహ్ మనందరికి దుఆ హక్కులను చెల్లించు అనుగ్రహమివ్వుగాక! (ఆమీన్)

☼☼☼☼☼

*Telugu Translation by : Hafiz Syed Rasool Niyaz,*
*Telugu Desk Ahmadiyya Mohalla, P.O.:Qadian, Dist:Gurdaspur, Pin:143 516, Punjab*